**:: “శ్రీమద్భగవద్గీత” – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 09.12.2020 ::**

**01.** పల్లవి : గోవింద గోవింద యని కొలువరే !
గోవిందా యని కొలువరే !! !! గోవింద !!

**02.** చరణం : హరి అచ్యుతాయని ఆడరే !
పురుషోత్తమాయని పొగడరే !
పరమ పురుషాయని పలుకరే !
సిరివర యనుచును చెలగరే జనులు !! !! గోవింద !!

**03.** చరణం : పాండవ వరదాయని పాడరే !
అండజవాహను గొనియాడరె !
కొండల రాయనినె కోరరె !
దండితో మాధవునినే తలచరే జనులు !! !! గోవింద !!

**04.** చరణం : దేవుడు శ్రీవిభుడని తెలియరే !
శోవల అనంతుని చూడరే !
శ్రీ వేంకటనాధుని చేరరే !
పావనమై ఎప్పుడును బ్రదుకరె జనులు !! !! గోవింద !!

- - -